# సమన్వయంతో లక్ష్యాలను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**అక్షర విజేత కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం జిల్లాలో చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల విషయంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ నిర్ధేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో ఎంపీడీవోలు,తహసీల్దార్లతో శాఖల వారీగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రకారం గ్రామ పంచాయతీల వారీగా ఓటరు జాబితాలను సకాలంలో సిద్ధం చేయాలని, ఇప్పటివరకు జిల్లాలో ఆశించిన స్థాయిలో పని జరుగుతుందని అన్నారు.జాబితా తయారీలో ఎక్కడా పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న నేపథ్యంలో గ్రామాల పరిధిలో ఎప్పటికప్పుడు పారిశు ధ్య పనులు చేపట్టాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. వారంలో రెండుసార్లు తప్పకుండా శానిటేషన్ పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. డెంగ్యూ, చికెన్ గునియా,వైరల్ ఫీవర్స్ ఉన్న ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. గ్రామాలలో తక్కువ ఖర్చుతో ప్రత్యేక ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని, నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వెనుకబడిన మండలాలు దీనిపై దృష్టి సారించాలన్నారు. ఈనెల 31 వరకు గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల పరిధిలో ఉన్నటువంటి కోనోకార్పస్ మొక్కలను తొలగించి వాటి స్థానంలో పగోడా తదితర మొక్కలను నాటించాలని అధికారులకు చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని, వాటి లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యశాఖ అధికారులు, సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని చెప్పారు. జిల్లాలో మందుల కొరత ఉన్నదని తన దృష్టికి వచ్చిందని దీని విషయంలో అధికారులు తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల విషయంలో ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తెస్తే వాటి విషయంలో నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విద్యాచందన, డిపిఓ చంద్రమౌళి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఖమ్మం, మహబూబ్ నగర్
బుధవారం 28-8-2024 పేజీలు : 8






# అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికీ అందాలి

**ములుగు, ఆగస్టు 27:** 'అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికీ అందాలి. ఆదివాసీలు, గిరిజనులు, అట్టడుగు వర్గాల అభ్యున్నతికోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యమిస్తోంది. వీటిని అందిపుచ్చుకొని ప్రజలు,ముఖ్యంగా ఆదివాసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి. అలాగే విద్యతోనే ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుందన్న విషయాన్ని అందూ గుర్తించాలి' అని గవర్నర్ జిష్టుదేవ్ వర్మ పేర్కొన్నారు. మూడురోజుల ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనకుగాను తొలిరోజైన మంగళవారం ఆయన ములుగు జిల్లాకు వచ్చారు. తొలుత గట్టమ్మ సమీపంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహం వద్ద రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ టీఎస్.దివాకర, ఎస్పీ శబరీశ్, ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా, డీఎఫ్‌వో రాహుల్ కిషన్‌జాదవ్, అదనపు కలెక్టర్లు శ్రీజ, మహేందర్‌జీ పూలమొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. గంటసేపు విశ్రాంతి తర్వాత ములుగు కలెక్టరేట్‌కు చేసుకున్న గవర్నర్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధికార యంత్రాంగంతో సమావేశమ య్యారు. మారుమూల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీలకు అత్యవసర వైద్యసేవలు అందించేందుకు కంటెయినర్ ఆస్పత్రులు ఏర్పాటుచేయడం అభినందనీయమని, వినూత్న ఆలోచనను అమలుచేసిన మంత్రి సీతక్కను అభినందించారు. ఆధునిక సమాజంలో ఆదివాసీలు, గిరిజనులు భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. పేదలకు మౌళిక వసతులు కల్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. గతంలో తాను రూరల్ డెవలప్‌మెంట్, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉందని తెలిపారు. గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా ఏజెన్సీ ప్రాంతా నికి రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా భౌగోళిక పరిస్థితులు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతీరుపై కలెక్టర్ టీఎస్.దివాకర పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

## చెరువుల ఆక్రమణలపై శ్వేతపత్రం విడుదల

**ఎన్ని చెరువులు కబ్జాకు గురయ్యాయో చూడాలి**

**పాఠ్యాంశంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం**

**రుణమాఫీ అందరికీ వర్తింప చేయాల్సిందే**

**కవితకు బెయిల్‌పై రాజకీయ విమర్శలు సరికాదు**

**సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్**



**హైదరాబాద్,ఆగస్ట్28:** హైదారాబాద్ జంట నగరాల పరిధిలో ఎన్ని చెరువులు కబ్జాకు గురయ్యాయో వాటి జాబితాను హైడ్రా విడుదల చేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్య పుస్తకాలలో చేర్చాలని కూనంనేని కోరారు. ఆర్ఎస్ఎస్ కు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలకు సంబంధం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అందరికీ రుణమాఫీ చేయాలన్నారు. మంత్రులు ఒక్కొక్కరు ఒక్కో మాట కాకుండా అందరూ కలిసి ఒకే మాట చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్‌తో పోల్చితే కాంగ్రెస్ వెయ్యి పాళ్ళు నయమని కూనంనేని ప్రశంసించారు. ఇదే సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీ విషయంలో పట్టింపులు ఎందుకని కూనంనేని ప్రశ్నించారు. ఇచ్చినవి ఇచ్చామని.. ఇవ్వనివి లేదని చెప్పాలని పేర్కొన్నారు. రేషన్ కార్డుకు నిబంధన ఎందుకని ఆయన ప్రశ్నించారు. చిన్న ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారని.. వారికి రుణమాఫీ చేయరాఅని కూనంనేని నిలదీశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు అందరికీ రుణమాఫీ చేయాలన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పులిమీద స్వారీ చేస్తున్నారని అన్నారు. చెరువుల ఆక్రమణలపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఐపీఎస్ రంగనాథ్ మంచి మనిషి అని... పనిలో స్పీడ్ ఉందని కూనంనేని కొనియాడారు. చెరువులు, శికం భూమిలో పర్మిషన్ ఇచ్చిన అధికారులు, మంత్రులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్‌ను రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. కవిత ఒక ఆడపిల్ల అని.. ఆమె తప్పు చేసిందా ఒప్పు చేసిందా అనేది కోర్టులు నిర్ధారిస్తా యని పేర్కొన్నారు. ఆడపిల్ల మీద అంత కక్ష ఎందుకు అని కూనంనేని ప్రశ్నించారు. రాజకీయంగా ఏమైనా చేయాలనుకుంటే కేసీఆర్‌తో చూసుకోవాలని.. ఆమెపై రాజకీయం ఎందుకని కూనంనేని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 17 ను అధికారికంగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

# వెలుగుమట్ల వినోబా నవోదయ కాలనీ
# పేద ప్రజలకు రక్షణ కల్పించాలి

**హై కోర్టు ఉత్తర్వులు అమలు చేసి ఆ భూమికి హద్దులు తేల్చి పేదలకు న్యాయం చేయండి.**

**ఓపిడిఆర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండ లింగయ్య.**




**అక్షర విజేత ఖమ్మం:**
నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓపిడిఆర్ (%ఖ్రాణ=%) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండ లింగయ్య మాట్లాడుతూ ఖమ్మం జిల్లా అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామం వినోబా (నవోదయ) కాలనీలో గత ఏడేళ్ల ుగా భూదాన బోర్డు ఇచ్చిన 100 గజాల ప్రొసీడింగ్స్ ఆధారంగా ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న పేద కుటుంబాలవారు న్యాయమైన పోరాటం చేసుకుంటున్న క్రమంలో హైకోర్టు ఉత్తర్వులు మంచి నీరు , కరెంట్ మొదలగు సౌకర్యాలు కలిపించమని చెప్పిన పైగా సహాయం అందకపోగా వందలాది కుటుంబాల ప్రజలు సమస్యల వలయంలో చీకట్లో మగ్గిపోతున్న సమయంలో ప్రజల తమ స్వంత డబ్బులతో మంచినీరు , కరెంట్ సమస్యలను కొంతమేరకు ఉపశమనం పొందుతూ అక్కడ గుడారాలు వేసుకుని జీవిస్తున్నారు.

ప్రభుత్వ అధికారుల నిరాకరణతో కరెంట్ , మంచి నీళ్ళ సమస్యలు గత 6 ఏళ్లుగా ఎదుర్కొంటూ జీవనం కొనసాగిస్తున్నారు . ఇది ఇలా ఉండగా ది:28-08-2024న మంగళవారం మధ్యహ్నం గం 1:00 సమయంలో బిక్కసాని దామోదర్ అనే రియల్ ఎస్టేట్ వ్యక్తి తనకున్న "ఎక్సపా ర్టీ డిక్రీ ని చూపిస్తూ జడ్జిమెంట్ గా పరిగణించుకొని కొంతమంది గుండాలకు డబ్బులు ఇచ్చి అలాగే మందు పొయించి బాధ్యత రాహిత్యంగా పోలీస్ వారి సహాయంతో పేద ప్రజలపై దౌర్జన్యం చేశారని ఆరోపించారు . బోర్డు వారి ప్రొసీడింగ్స్ తో అర్హత కలిగిన ప్రజలు హై కోర్టు ఉత్తర్వులతో న్యాయమైన పోరాటం చేస్తున్న వినోబా నవోదయ కాలనీ పేద ప్రజలపై రక్షణ ఇవాల్సిన పోలీసులే దగ్గరుండి ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారికి మద్దతుగా ఉంటున్నారని ఆరోపించారు . ఆ భూమికి పోలీస్ వారు జోక్యం చేసుకోరాదని పత్రికా ముఖంగా కోరారు . అలాగే మిగిలిన భూ భాగానికి 'స్టేటస్ కో" అమలులో కొనసాగుతున్న తరుణంలో చట్టాన్ని తమ చేతిలోకి తీసుకొని చట్టానికి వ్యతిరేకంగా నడవడం సరైనది కాదన్నారు . న్యాయంగా చట్ట పరిధిలో బతుకుతున్న పేద ప్రజలు నివాసమున్న భూదాన భూమిలోకి దౌర్జన్యంగా వ్యవహరించి తీరును చూస్తే పోలీసులేనా అన్న సందేహం కలుగుతుందన్నారు . ఈ వ్యవస్థలో స్త్రీలను గౌరవించాలని ఒక వైపు ప్రభుత్వ సూక్తులు చెప్తూ , మరో వైపు మహిళలనీ చూడకుండా విచక్షణ రహితంగా చేతులు వేస్తూ భూతులు తిడుతన్న రౌడీల చేస్తున్న వికృత చేతల వైపు వత్తాసు పలుకుతూ చూసి చూడనట్టుగా పోలీసులు చోద్యం చేశారు . ఇది వారి ఇంటి మహిళలను ఇలా చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటారు . కానీ పేదలకు రక్షణగా ఉండాల్సిన రక్షక భటులే కాలనీ ప్రజలను హింసించే విదానానికి దారి తీసారు . ఇది ప్రభుత్వ పాలనా..! ప్రజల సంక్షేమ పాలనా..! ఒక పేద వాడు న్యాయంగా 100 గజాల స్థలం లో బ్రతికే హక్కు ఈ వ్యవస్థలో లేదా ..! 2014 సంవత్సరంలో భూదాన బోర్డు వారికి దరఖాస్తులు పెట్టుకొ%శీ%టే వారికి ఇచ్చిన ప్రొసీడింగ్స్ ఆధారంగా ఇల్లు నిర్మించుకొని అక్కడి పేదల కష్టార్జితంతో బ్రతుతున్న కాలనీ వాసులలోని ఒక మహిళ అని చూడకుండా తలపై బండ రాయితో కొట్టించి హత్య ప్రయత్నం చేయించినది కాంగ్రెస్ ప్రభుత్వ%శీ%మే అన్నారు . మహిళలను గౌరవించాల్సిన రక్షక బటులు రక్షణ ఇవ్వాల్సిన పోలీసులే పేదలపై ఈలాంటి చర్యలకు పాల్పడిన బిక్కసాని దామోదర్ మరియు వారి కుమారుడు జస్వంత్ అతని గుండాలు అనుచరులుపై చట్టపరమైన చర్యలు తీసుకోని వినోబా నవోదయ కాలనీ పేదకుటుంబాల ప్రజలకు రక్షణ కల్పించాలని , అలాగే కాలనీ పేదలకు వారికున్న (62) ఎకరాల (7) కుంటల భూదాన భూమికి హద్దులు తేల్చి మంచినీళ్ళు , కరెంట్ మొదలగు సౌకర్యాలు కల్పించి న్యాయం చేయాలని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (%ఖ్రాణ=%) ఉమ్మడి జిల్లా శాఖ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (%ఖ్రాణ=%) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బాణాల లక్ష్మణా చారి , జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కొప్పేర వెంకన్న , ముడిగా రాములు ,చొప్పదండి బాలకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు .

# ఫిర్యాదులపై ఆధారాల సేకరణ

**పరిశీలించి..నిర్ధారించుకుంటున్న హైడ్రా**

**తాజాగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కాలేజీలకు నోటీసులు**

**హైదరాబాద్,ఆగస్ట్28:** ఆక్రమణలపై వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి, నిర్ధారించుకుంటున్న హైడ్రా నోటీసులు ఇస్తోంది. నేరుగా కూల్చివేతలకు దిగుతోంది. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి హైడ్రా షాక్ ఇచ్చింది. మర్రి రాజశేఖర్ ఇంజినీరింగ్ కాలేజీలకు హైడ్రా నోటీసులు పంపింది. దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ఐటీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కాలేజీలను అక్రమంగా నిర్మించారంటూ హైడ్రా నోటీసులు పంపింది. వీటిని చిన్న దామెర చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో కట్టారంటూ ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో అధికారులు నోటీసులు పంపించారు. దీనిపై 15రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. కాలేజీలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకో వాలని లేనిపక్షంలో తగిన చర్యలు తప్పవంటూ రాజశేఖర్ రెడ్డిని హైడ్రా హెచ్చరించింది. దామెర చెరువులో నిర్మించిన మర్రి రాజశేఖర్ రెడ్డి కాలేజీలను ఇటీవల హైడ్రా బృందం పరిశీలించింది. వాటిని అక్రమంగా నిర్మించారంటూ అధికారులు నిర్ధారణకు వచ్చారు. అయితే గతంలో చిన్నదామెర చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన కొన్ని భవనాలను మున్సిపల్ అధికారులు ఇప్పటికే కూల్చివే శారు. ఇటీవల మరో బీఆర్ఎస్ నేత, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందిన విద్యాసంస్థలకు సైతం హైడ్రా నోటీసులు ఇచ్చింది. మేడ్చల్ జిల్లా నాడెం చెరువు బఫర్‌జోన్‌లో రాజేశ్వర్‌రెడ్డికి చెందిన అనురాగ్ విద్యాసంస్థలు, గాయత్రి ఎడ్యుకేషనల్ ట్రస్టు అక్రమ నిర్మించారంటూ నీటిపారుదల శాఖ ఫిర్యాదు మేరకు హైడ్రా నోటీసులు జారీ చేసింది. దీనిపై పోచారం ఐటీసీ పోలీసుస్టేషన్‌లో కేసు కూడా నమోదైంది. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్ పంచాయతీ కొర్రెముల రెవెన్యూ పరిధిలోని 813 సర్వే నంబర్‌లో ఈ నిర్మాణాలు ఉన్నాయి. అయితే నాడెం చెరువుకు 30మీటర్ల బఫర్‌జోన్ వదిలిపెట్టి నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా సదరు విద్యాసంస్థల యాజమాన్యం నిబంధనల్ని ఉల్లంఘించినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే పల్లా మాత్రం అక్రమంగా కేసులు పెట్టారని, న్యాయపరంగా ముందుకు వెళ్తానని హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేసిన హైకోర్టు నిబంధనల ప్రకారం హైడ్రా ముందుకు వెళ్లాలని సూచించింది. ఇదిలావుంటే రెవెన్యూ అధికారులు ఇచ్చిన నోటీసులపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కాలేజీ యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. పిటిషన్లపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం.. వారం రోజుల వరకు కాలేజీలపై చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. వారం రోజుల్లో తహసీల్దార్ నోటీసులకు వివరణ ఇవ్వాలని విద్యాసంస్థలను ఆదేశించింది. కాలేజీల వివరణ కూడా విని చట్టప్రకారం తగిన నిర్ణయం తీసుకోవాలని తహసీల్దార్‌కు న్యాయస్థానం సూచించింది.

## విద్యుత్ పోరాట అమరుల
# త్యాగం చిరస్మరణీయం

**సిపిఎం మండల కార్యదర్శి ఎస్ రాజు**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**



విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని సిపిఎం మండల కార్యదర్శి ఎస్ రాజు అన్నారు. ఆత్మకూర్ మండల కేంద్రంలో ఆగస్టు 28, 2000 సంవత్సరం హైదరాబాద్ బషీరాబాద్ లో విద్యుత్ పోరాటం సందర్భంగా పోలీస్ కాల్పుల్లో మరణించిన అమరులు చిత్రపటాలకు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రపంచ బ్యాంక్ షరతుల్లో భాగంగా విద్యుత్ ఛార్జీల పెంపుకు ఆనాటి చంద్రబాబునాయుడు ప్రభుత్వం పూనుకొంద న్నారు. దానికి వ్యతిరేకంగా వాపక్షాలు చలో అసెంబ్లీ నిర్వహించాయ న్నారు. అసెంబ్లీ వైపు దూసుకుపోతున్న ఆందోళనకారులపై పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారన్నారు. ముగ్గురు అమరులు పోరాటంలో అమరులయ్యారన్నారు. ఆ పోరాటం ప్రజల్లో చైతన్య స్ఫూర్తిని నింపిందన్నారు. ఫలితంగా తర్వాత వచ్చిన ఏ రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల పెంపుకు సాహసం చేయలేదన్నారు. దేశంలో రాష్ట్రంలో ప్రజలు అధిక ధరలు, నిరుద్యోగం, పేదరికం, రైతులు కూలీలు శ్రామికుల సమస్యలు పెరిగాయి అన్నారు. విద్యుత్ పోరాట అమరుల స్ఫూర్తితో సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఎం నాయకులు రవి ప్రకాష్ ఇస్మాయిల్ కృపాదానం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఐపిఎస్ అంకిత్ కుమార్ సంకవార్‌ని కలిసిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం

**అక్షర విజేత భద్రాచలం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో నూతనంగా ఐపిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అంకిత్ కుమార్ సంకవార్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి. ఐపిఎస్ ని శాలువాతో సన్మానించిన. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెల తిరుపతిరావు, యూత్ నాయకులు ఆకుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో దయాకర్ రెడ్డి పర్యటన

**అక్షర విజేత నేలకొండపల్లి**

**ఖమ్మం / పాలేరు :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీహర్ష ఫైనాన్స్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అదేవిధంగా మమతా రోడ్ లోని కాకతీయ పాఠశాలలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి లో జరిగిన ఆధారపు రమేష్ కుమారుని వివాహానికి, గోళ్ళపాడు గ్రామంలో జరిగిన గార్ల లక్ష్మయ్య కుమారుని వివాహానికి హాజరయ్యారు. కూసుమంచి మండలంలో జరిగిన కాంపాటి కోటయ్య కుమారుని వివా హ నిశ్చితార్థానికి, పోలంపల్లి ఉప్పలయ్య కుమారుని వివాహానికి హాజర య్యారు. చేగొమ్మలో కొండపర్తి సురేష్ పెదనాన్న దశదిన కర్మలో పాల్గొన్నారు.



## ఖమ్మం లోపలు వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ

**అక్షర విజేత ఖమ్మం:**



బి.ఆర్.యస్ మాజీ లోక్ సభ పక్ష నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం నాడు ఖమ్మం జిల్లాలో పర్యటించారు అందులో భాగంగా ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన మల్లీడి నిర్మల-వెంకటకోటయ్య ల కుమార్తె వివాహం బుధవారం సాయంత్రం జరగనుండగా వారి నివాసానికి వెళ్లిన నామ నాగేశ్వరరావు వారి సతీమణి నామ చిన్నమ్మ పెళ్లి కుమార్తెను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలానే అక్కడ నుండి యస్.ఆర్ గార్డెన్స్ నందు జరుగుతున్న మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం మనువడు వెంకటసాయి అఖిల్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం హోటల్ యస్ పార్క్ నందు జరుగుతున్న వడ్లమూడి వెంకట్రావు, మాలతిల కుమార్తె అభినయ వివాహ నిశ్చితార్థ వేడుక కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో ఆయన వెంట ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్, మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, అడ్వకేట్ పోట్ల మాధవరావు, కోలేటి ప్రభాకర్ రావు, నామ రామారావు, నామ సుధాకర్, రావూరి కోటేశ్వరరావు, రావూరి మాధవరావు , ఉన్నం అప్పారావు , నన్నక నాని , బిఆర్ఎస్ నాయకులు జొన్నలగడ్డ శ్రీధర్, గుడిబోయిన దర్గయ్య, శంకర్, కూరపాటి నరేందర్, మల్లెదు కృష్ణయ్య గౌర్రాజు శంకర్రావు, మోరంపూడి ప్రసాద్, నాగసాయి, నగేష్, పిల్లి చిన్ని కృష్ణ, లింగరాజు, దిశ కమిటీ మాజీ సభ్యులు చింతలచెర్వు లక్ష్మి, పార్టీ మహిళా నాయకులు సకీనా, చిత్తారు ఇందుమతి, నామ సేవాసమితి సభ్యులు పాల్వంచ రాజేష్ ,రేగళ్ల కృష్ణప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## కిష్టారెడ్డిపేట శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో గోకులాష్టమి వేడుకలు

**అక్షర విజేత, పెబ్బేరు:**



పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని చెలిమిల్ల,కిష్టారెడ్డి పేట శివారులో గల శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో గోకులాష్టమి వేడుకలు మంగళవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఆలయ పూజారి శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయన వర్షఋతు శ్రావణ బహుళ అష్టమి తిథి రోజు రోహిణి నక్షత్రమున గోకులాష్టమి వేడుకలు నిర్వహించడం ఈ ఆలయంలో ఆనవాయితీగా జరపబడుతుందని వివరించారు. ఈ ఆలయంలో స్వామివారికి ప్రాతః కాలము నందు పంచామృత అభిషేకం,అలంకరణ విష్ణు సహస్రనామ పారాయణ.షోష్టి మహా నిరాజనం,సాయంకాలం స్వామివారి ఊరేగింపు,ఉట్ల కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ఆలయ సభ్యులు మహిళల కోలాటం, గ్రామ పెద్దలు మరియు యువకుల సమక్షంలో భజన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాల వితరణతో కార్యక్రమం ముగించబడినది.

## సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

**అక్షర విజేత/గట్టు**

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలం పరిధిలోని ఆరగిద్ద గ్రామానికి చెందిన జయమ్మ %ఎ/శీ% శ్రీనివాసులు కు 60000,రూపాయల చెక్కును చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు మాజీ ఎంపీపీ విజయ్ మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి,కృష్ణ గౌడ్,చిన్న గోవిందు,సెద్రిక్, ఆంజనేయులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో లక్ష్యాలను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**



**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**

జిల్లాలో చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల విషయంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో ఎంపీడీవోలు, తహసీల్దార్లతో శాఖల వారీగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రకారం గ్రామ పంచాయతీల వారీగా ఓటరు జాబితాలను సకాలంలో సిద్ధం చేయాలని ఇప్పటివరకు జిల్లాలో ఆశించిన స్థాయిలో పని జరుగుతుందని అన్నారు. జాబితా తయారీలో ఎక్కడా పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న నేపథ్యంలో గ్రామాల పరిధిలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. వారంలో రెండుసార్లు తప్పకుండా శానిటేషన్ పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. డెంగ్యూ చికెన్ గునియా వైరల్ ఫీవర్స్ ఉన్న ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. గ్రామాలలో తక్కువ ఖర్చుతో ప్రత్యేక ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వెనుకబడిన మండలాలు దీనిపై దృష్టి సారించాలన్నారు. ఈనెల 31 వరకు గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల పరిధిలో ఉన్నటువంటి కోనోకార్పస్ మొక్కలను తొలగించి వాటి స్థానంలో పగోడా తదితర మొక్కలను నాటించాలని అధికారులకు చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని వాటి లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యశాఖ అధికారులు, సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని చెప్పారు. జిల్లాలో మందుల కొరత ఉన్నదని తన దృష్టికి వచ్చిందని దీని విషయంలో అధికారులు తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల విషయంలో ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తెస్తే వాటి విషయంలో నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విద్యాచందన, డిపిఓ చంద్రమౌళి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పట్టా భూమిని అక్రమించి గుడిసెలు వేశారు

**- తొలగించమంటే దౌర్జన్యం చేస్తున్నారు - అన్ని హక్కులు ఉన్న నా భూమికి రక్షణ కల్పించాలి**

**- స్థానికేతరుల దాడులపై చర్యలు తీసుకోవాలి - మీడియా సమావేశంలో భూ యజమాని వేజళ్ల సురేష్ కుమార్**

**అక్షర విజేత ఖమ్మం:**




తన పట్టా భూమిలో గుడిసెలు వేసి తొలగించమంటే దౌర్జన్యం చేస్తున్నారని భూ యజమాని వేజళ్ల సురేష్కుమార్ తెలిపారు. కొంత మంది పేదల ముసుగులో స్థానికేతర అరాచక శక్తులను పోగేసి పట్టా భూములు అక్రమిస్తూ ఇబ్బందులు పెడుతున్నారని ఆయన తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు బుధవారం చేసిన విలేకరుల సమావేశంలో వెజళ్ల సురేష్ కుమార్ మాట్లాడుతూ.. తాను పోతుల వెంకటేశ్వర్లు, సీతయ్య అనే వ్యక్తుల నుంచి సర్వే నెం. 148లో మూడు ఎకరాల ఎనిమిది కుంటలు, సర్వే నెం.149లో ఐదు ఎకరాలను కొనుగోలు చేశానని చట్టబద్ధంగా లే అవుట్ అనుమతులు తీసుకున్నానని ఇందుకు గాను రూ. 30లక్షలు ప్రభుత్వానికి చలానా రూపంలో చెల్లించానని ఆయన తెలిపారు. కొద్ది రోజులుగా భూ దాన్ ల్యాండ్ పేరుతో భూములు అక్రమించిన స్థానికేతరులు దానిని ఒక వ్యాపారంగా మార్చుకుని పక్కనే ఉన్న నా భూమిలో గుడిసెలు వేసి విక్రయిస్తూ తాను అడ్డుకుంటే అసాంఘిక శక్తులతో దాడులు చేయిస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికే రెండు సార్లు నా వాహనాన్ని ధ్వంసం చేశారని చట్ట ప్రకారంగా ఆ భూమిపై అన్ని హక్కులు తనకు ఉన్నాయని ఆయన తెలిపారు. ఎప్పుడో రద్దయినా భూదాన్ ట్రస్టు బోర్డు పేరుతో ఫోర్జరీ పట్టాలు సృష్టించి పేదల మాటున లక్షలు దోచుకునే కొందరు ఇటువంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అధికారులు పూర్తి విచారణ చేసి తన భూమికి రక్షణ కల్పించాలని తనపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయస్థాన పరంగా భూమిపై అన్ని హక్కులు నాకే ఉన్నట్లు తీర్పునిచ్చారని ఈ తీర్పును అమలు చేయాల్సిన బాధ్యత స్థానిక రెవెన్యూ, పోలీస్ అధికారులపై ఉందని తక్షణం నా పట్టా భూమిలో వేసిన గుడిసెలను తొలగించి నాకు న్యాయం చేయాలని సురేష్కుమార్ కోరారు. ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగిన కారణంగా తాను ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయానని ఇకనైనా పోలీస్, రెవెన్యూ అధికారులు తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు. మీడియా సమావేశంలో దిరిశాల వెంకటేశ్వరరావు, బండి జయకిషోర్ పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే మట్టా

**కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**అక్షర విజేత/ సత్తుపల్లి**



పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల సహకారంతో సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తామన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై అనవసరమైన విమర్శలు చేస్తున్నారని మండిప డ్డారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కాంగ్రెస్ నాయకులు ఎండి కమల్ పాషా, నరుకుళ్ళ అప్పారావు, మానుకోట ప్రసాద్, గాదె నాగు, సారధి రెడ్డి, మట్టా చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి కృషి

**అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**






జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. బుధవారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరుగుతున్న ఉద్యోగుల క్రీడా పోటీల సందర్భంగా ఆయన హాజరై చెస్ టేబుల్ టెన్నిస్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అధునాతన క్రీడా పరికరాలను సమకూర్చడమే కాకుండా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. తాను పీడీ టీచర్ ను అయినందున క్రీడల పట్ల ఎంతో విశ్వాసం ఉంటుందని దాన్ని దృష్టిలో పెట్టుకొని క్రీడాకారులను, ఉద్యోగులను నిరంతరం ప్రోత్సహించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రెండు రోజులపాటు జరగనున్న ఉద్యోగుల క్రీడా పోటీలలో పాల్గొనే అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

**క్రీడల్లో రాణించాలి: కలెక్టర్..**

క్రీడాకారులు రాణించినప్పుడే గుర్తింపు లభిస్తుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రకాశం స్టేడియంలో ప్రభుత్వ ఉద్యోగుల క్రీడలను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ బుధవారం ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్చంద్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏటా జాతీయ క్రీడా ఉత్సవం జరుపుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా క్రీడల్లో పాల్గొనాలని దానివల్ల మానసిక శారీరిక దృఢత్వం ఏర్పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ క్రీడలలో బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, త్రో బాల్, చెస్ మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్ టగ్ ఆఫ్ వార్, 100 మీటర్స్ వాక్, పరుగు పందెం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**శ్రీనగర్ మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్**

**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**



గణపతి నవరాత్రుల ఉత్సవాలు కుల మతాలకతీతంగా ఐకమత్యంతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్ చంద్ అన్నారు. గణపతి నవరాత్రుల ఉత్సవాల ప్రారంభం సందర్భంగా శ్రీనగర్ కాలనీ, ఇందిరానగర్ కాలనీలల్లో గణపతి మండపాల వద్ద బుధవారం జరిగిన కర్ర పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్ చంద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీనగర్ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసే గణపతి మండపాల నిర్వాహకులు ఐకమత్యంతో శాంతియుత వాతావరణంలో ప్రతిరోజు పూజ భజన కార్యక్రమాలతో ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ఎవరికీ ఇబ్బంది లేకుండా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు కొండపల్లి రామ కృష్ణ, వీరా చారి, ప్రవీణ్, సురేష్, నరేష్, సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మా ఐదు గ్రామాల ప్రజలు ఏం పాపం చేశాము మా బ్రతుకులు ఇంతేనా

**జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ స్పందించండి మమ్ములను చదువుకు దూరం చెయ్యొద్దండి**

**అక్షర విజేత/అయిజ**



అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం పరిధిలోని గ్రామాలకు గత పది రోజుల నుండి బస్సులు లేక పాఠశాల కళాశాలలకు వెళ్ళని విద్యార్థులు ఐదు గ్రామాల విద్యార్థులు దాదాపు మూడు వందల మంది విద్యకు దూరం ఒకరోజు వర్షం కురవటంతో పొలంలో వాగుపై గల తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోయింది,గత మూడు రోజుల కింద అధికారులు చొరవ తీసుకుని తాత్కాలిక రోడ్డు వేయించిన పెద్ద వాహనాలకు అడ్డుకట్ట,బస్ కార్లు తిరగకుండా కాంట్రాక్టర్ సొంత లబ్ధి కోసం వాగు ఇరువైపులా ఎత్తు మట్టి వేసి అడ్డు గత రెండు రోజులుగా విద్యార్థులే కాకుండా రెండు రాష్ట్రాల మధ్య రవాణా బంద్ బైక్ లు మాత్రమే వెళ్ళుటకు అవకాశం,తాత్కాలిక రోడ్డు కూడా తుతూ మంత్రంగా వేయడంతో చిన్న వాహనం వెళ్లిన కూరుకు పోతున్నాయి,ఉత్తనూర్ నుంచి వాహనాలు వెళ్లిన పెద్ద బస్ లు వెళ్లడానికి ఇబ్బంది కావడంతో బస్ బంద్ పెట్టిన ఆర్టీసీ,ఆరు సంవత్సరాలుగా మా ఐదు గ్రామాలు అంటే ఎందుకో రాజకీయ నాయకులకు అధికారులకు చిన్న చూపు,దాదాపు రెండు వారాలు అవుతున్న మూడు వందల మంది విద్యార్థులు చదువుకు దూరం అవుతున్న పట్టించుకోని అధికార యంత్రంగం,మరి మేము జనాబలెక్కల్లో ఉన్నట్ల లేనట్లా మాకు ఇదేం కర్మ అని విద్యార్థులు ప్రజలు వాపోతున్నారు,తాత్కాలిక రోడ్డు పటిష్టం చేసి బస్సులు తిరేగల చూడాలని మమల్ని చదువుకు దూరం చెయ్యకుండా ఆర్టీసీ బస్సులు నడపించాలని విద్యార్థులు ప్రజలు వేడుకుంటున్నారు అయిజ నుండి పలికల్ రోడ్డు లో అయిజ శివారులో గల పొలంలోని వాగు పై బ్రిడ్జి నత్తనడకన సాగుతూ తాత్కాలిక రోడ్డును తూతూ మంత్రంగా వేస్తూ వీళ్ళు ఉంటే ఎంత పోతే ఎంత అనేలా అంటే ముట్టి ముట్టనట్టు పైసలే పరమావధిగా తమ సొంత లబ్ధి కోసం తాత్కాలిక రోడ్డును కూడా అంటి పట్టనట్టుగా వేస్తున్న వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నాయి గత పది రోజుల కింద పడిన వర్షానికి తూతూ మంత్రంగా వేసిన తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోయింది అయితే పది రోజుల తర్వాత మరల బయట నుండి తెచ్చి మట్టి వేయగా అది కూడా ఇరువైపులా పెద్ద వాహనాలు బస్సులు ప్రయాణించకుండా అడ్డుకట్ట వేశారు ఎందుకంటే మధ్యలో ఆ వాహనాలు పెడితే దిగబడతాయి ఎందుకనగా తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేసిన దానిపై రెండుసార్లు రోలర్ తిరిగితే గట్టిపడుతుంది ఎలాంటి వాహనాలు వెళ్లిన ఏ ఇబ్బంది ఏర్పడదు అయితే ఇక్కడ ఆర్ అండ్ బి అధికారులు కాంట్రాక్టర్ కుమ్మక్కై ఎవరు అడగని ఎడల అలా పేరుకే వేషం అన్నట్లు అలా వేసి వదిలేసి వెళ్లిపోయారు కానీ దానివల్ల ఆర్టీసి బస్సులు తిరగక వాహనాలు వెళ్ళక రెండు రాష్ట్రాల మధ్య రవాణా బంద్ కావడమే కాకుండా ఈ రోడ్డులో గల ఐదు గ్రామాల తుపత్రాల మేడికొండ పులికల్ రాజాపురం బోయినపల్లి కొత్తపల్లి దాదాపు 300 మంది విద్యార్థులు రెండు వారాలుగా విద్యకు దూరమై చదువుకు దూరమై ప్రైవేట్ వాహనాలకు డబ్బులు పెట్టి వెళ్లలేక నిరుపేద విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారు చదువుకోవడానికి గత ఆరు సంవత్సరాల నుండి రోడ్డు బాగోలేక ఇప్పుడిప్పుడే కొద్ది వరకు రోడ్డు బాగుపడిన మళ్లీ మాకు కర్మ గాలి వర్షానికి వాగుపై రోడ్డుపై బస్సులు కూడా నడవకుండా ఇబ్బంది పడుతున్న ఎవరు పట్టించుకోవట్లేదు అని ఐదు గ్రామాల విద్యార్థులు ప్రజలు వాపోతున్నారు.దయచేసి కలెక్టర్ స్పందించి ఈ విషయమై మాపై దయవుంచి ఈ రోడ్డును మరియు వాగుపై గల తాత్కాలిక రోడ్డును పటిష్టం చేసి ఆర్టీసీ బస్సులు నడిపి మమ్ములను చదువుకోవడానికి అవకాశం కల్పించాలని విద్యార్థులు ప్రజలు వేడుకుంటున్నారు.

# రుణమాఫీకి షరతులు విధించడం సరికాదు

**- రూ.2 లక్షల రుణమాఫీ తక్షణం అమలు చేయాలి**

**- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాధం - ఏఐకెఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా**



**అక్షర విజేత భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**

రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలు మాఫీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం షరతులు విధించడం సరైంది కాదని తెప్పతగలేసిన చందంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఏఐకెఎస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాధం, జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ అన్నారు. ఏఐకెఎస్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు రూ.2 లక్షల రుణాలు మాఫీ చేయాల్సిన ప్రభుత్వం కేవలం 50 శాతం మంది రైతులకు మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. రూ.31 వేల కోట్లు మాఫీ చేయాల్సివుండగా మూడు విడతల్లో కేవలం రూ.18 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసి వేలాది మంది రైతులను మోసం చేసిందని ఆరోపించారు. రేషన్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, పిఎంకెఎస్ నిబంధనలు రైతాంగానికి గుదిబండగా మారాయని రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది రైతులు రుణ మాఫీకి దూరం అవుతున్నారని అన్నారు. ప్రభుత్వ తీరుతో రైతులు ఆందోళనకు గురి అవుతున్నారని, ఈ ఏడాది సాగుకు సృష్టి చెప్పాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా మాఫీ చేస్తామని మంత్రుల హామీ అమలుకు నోచుకోవడం లేదని రూ. 2 లక్షల ఋణం మాఫీ అవుతుందని ఎదురు చూస్తున్న రైతులు ఆ మొత్తాన్ని చెల్లించాలని నిబంధన విధించడం ఎన్నికల హామీని విస్మరించడమేనన్నారు. రుణమాఫీ సమస్యపై ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళను చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, వీసంసెట్టి పూర్ణ, అడుసుమిల్లి సాయిబాబు, చిరుమామిళ్ళ వెంకటేశ్వరావు, యాస.రోశయ్య, గుగులోత్ రాంచందర్, నరాటి రమేష్, పరమ ఇమ్మనియేల్, భూక్యా నెహ్రూ, కోటి నాగేశ్వరావు, శనిగారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన : బి. చంద్రశేఖర్ యాదవ్

**అక్షర విజేత చిన్నంబావి**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన శ్రీమతి మీనిగా రంగమ్మ- రాముడు ఆహ్వానం మేరకు వారి కుమారుడైన శ్యాంసుందర్ వివాహానికి చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. చంద్రశేఖర్ యాదవ్ హాజరయ్యారు. జటప్రోలు గ్రామములోని మాధవస్వామి ఆలయంలో జరిగిన శ్యామ్ సుందర్-పవిత్ర నూతన దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు.

# అల్ప సంఖ్యాక వర్గాలకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలి

### జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ సహజాది



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి**
వనపర్తి జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల అభ్యున్నతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ సహజాది సూచించారు.బుధవారం కమిషన్ సభ్యులు వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ ఆర్. గిరిధర్ తో కలిసి 15 పాయింట్ ప్రోగ్రాం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 15 పాయింట్ ప్రోగ్రాం కింద వనపర్తి జిల్లాలో అల్ప సంఖ్యాక వర్గాల ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై ఆరా తీశారు. మైనారిటీలకు సంబంధించిన ఎన్ని పాఠశాలలు ఉన్నాయి, అందులో ప్రభుత్వ స్థలంలో ఉన్నవి ఎన్ని, ఎంతమంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు అనే వివరాలను జిల్లా విద్యా శాఖ అధికారిని ప్రశ్నించారు. ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలు 15, ఉన్నత పాఠశాలలు 3 ఉన్నాయని వాటిలో 652 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నట్లు డి.ఈ.ఒ సమాధానం ఇచ్చారు. మిగిలిన ప్రభుత్వ పాఠశాలల్లోను మైనార్టీ విద్యార్థులు గణనీయంగా విద్యాభ్యాసం చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని ముఖ్యంగా మరుగుదొడ్ల శుభ్రంగా ఉండవు కాబట్టి ప్రతి పాఠశాలలో మరుగుదొడ్ల శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. తరచుగా పాఠశాలలు సందర్శించి పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. శాదిముబారక్, నైపుణ్య శిక్షణ, షాదిఖానాల నిర్మాణాలు, ప్రధానమంత్రి జన్ ఆవాస్ యోజన, వక్ఫ్ భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో షాదిఖానాలు మంజూరు అయ్యాయని వాటిలో కొన్ని పూర్తి కాగా మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నట్లు ఆర్డీఓ పద్మావతి వివరించారు. లక్ష రూపాయల సబ్సిడీ రుణాలు వంద మందికి ఇవ్వడం జరిగిందని, 280 కుట్టు మిషన్లు, 9809 మంది. మైనార్టీ విద్యార్థులకు రూ. 652 లక్షల పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ఇచ్చినట్లు గణాంకాలు తెలిపారు. మసీదుల వద్ద కామన్ హాల్స్ నిర్మాణ పనులు జరుగుతున్నట్లు ఆర్డీఓ వివరించారు. ఘనపూర్ మండలంలో 21 ఎకరాల వక్ఫ్ భూములు ఆక్రమణకు గురి అయినట్లు అదేవిధంగా ఆత్మకూరులో వక్ఫ్ భూముల ఆక్రమణల పై మైనారిటీ పెద్దలు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కమిటీ సభ్యులు వెంటనే చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో అల్ప సంఖ్యాక వర్గాల అభ్యున్నతి కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని తెలియజేశారు. జిల్లా ఎస్పీ ఆర్. గిరిధర్ మాట్లాడుతూ జిల్లాలో త్రిబుల్ తలాక్ వంటి కేసులు నమోదు కాలేదని, శాంతి భద్రతల విషయంలో ఎలాంటి సమస్యలు లేవని చెప్పారు.అంతకు ముందు కమిషన్ సభ్యులు సయ్యద్ సహజాదిని జిల్లా కలెక్టర్, ఎస్పీ పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి, జిల్లా అధికారులు తదితరులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి బస్టాండ్‌కు బస్సులు పెంచుతూ సౌకర్యాలు కల్పించాలి

**- బస్టాండ్ లో సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బందులు - బస్సుల సంఖ్య పెంచాలి**

**- తెలంగాణ ఆర్టిసి ఎండి సజ్జనార్ పర్సనల్ పిఏ కి వినతి - బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి**
వనపర్తి జిల్లా కేంద్రంలో బస్టాండ్లలో సరియైన సౌకర్యాలు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని టాయిలెట్స్ మరుగుదొడ్లు ప్రయాణికులకు తగ్గట్టు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారని ప్రయాణికుల రద్దీ దృశ్య బస్సుల సంఖ్య పెంచాలని తెలంగాణ ఆర్టీసి ఎండి సజ్జనార్ పర్సనల్ పిఏ కు వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షులు వినతిపత్రాన్ని అందించారు సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలలో ఒక్కటైనా ఉచిత బస్సు ప్రయాణం వల్ల రోజుకు రజ్జీ పెరుగుతూ మహిళలకు విద్యార్థులకు ప్రయాణాల వలన రద్దీ పెరగడం చాలించాలని బస్సులు వల్ల ప్రయాణికులు రాజకీయ సంఖ్యలో బస్టాండ్ ఆవరణలో గంటలు కొద్ది వేచి ఉంటున్నారని వారికి సరైన సదుపాయాలు మరుగుదొడ్ల టాయిలెట్లు కల్పించాలని ప్రారంభం దశలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు తప్ప ఇప్పటికే అభివృద్ధి నేర్చుకోలేదని తక్షణమే వనపర్తి బస్టాండ్లో మౌలిక వసతులు కల్పిస్తూ ప్రయాణికుల రద్దీ దృశ్య సౌకర్యాలు కల్పించాలని పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కూర్చోవడానికి బస్టాండ్ ఆవరణలో మంచినీటి వసతి కూర్చోవడానికి ఏర్పాట్లు చేయాలని పసిపిల్లలు తల్లిదండ్రులు బస్టాండ్ ఆవరణలో వారికి ఏర్పాట్లు చేయాలని డిమాండ్ తో కూడిన పత్రాన్ని అందించారు ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలకు బస్సు చేతు ఎత్తిన కాద బస్సు ఆపాలి అని నిబంధన ఉన్న అది ఎక్కడ కూడా అమలు పరచడం లేదని డ్రైవర్ల నిర్లక్ష్యం కారణంగా ఒకరిద్దరు మహిళలు ఉన్నచోట బస్సు ఆపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే పై సమస్యలపై దృష్టి పెట్టి అమలుపరచాలని ఈ సందర్భంగా తెలియజేశారు రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తూరు ప్రభాకర్ వనపర్తి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు సీతారాములు మాజీ కౌన్సిలర్ ఓబీసీ వనపర్తి పట్టణ అధ్యక్షులు రాజనగరం నల్లపూసల రవి కుమార్ వనపర్తి పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి నవీన్ చారి ఉపాధ్యక్షులు శంకర్ యాదవ తదితరులు పాల్గొన్నారు

### వివాహ వేడుకకు,నామకరణ

# మహోత్సవానికి హాజరైన



**అక్షర విజేత/గద్వాల టౌన్**
మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల,హనుమంతు నాయుడు జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ గద్వాల పట్టణంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో పవన్ యాదవ్ వెడ్స్ కరుణ ల వివాహ వేడుకకు హాజరై,నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు,అనంతరం, మల్దకల్ మండలంలోని బిజ్జెర బసప్ప మనవడు నామకరణ మహోత్సవానికి హాజరై,చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బాసు గోపాల్,తిమ్మప్ప గౌడ్, గంగాధర్,గోపి,రాజాగోపాల్, కామేష్,దోర్నాల వీరేష్ మరియు మల్దకల్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ గడప పునః నిర్మాణ ప్రతిష్ట

**అక్షరవిజేత,పెబ్బేరు:**



పెబ్బేరు మండలంలోని సూగూరు గ్రామంలో సంస్థాన కాలంలో నిర్మించిన శ్రీ వీరభద్ర స్వామి వారి ఆలయం శిథిలావస్థకు చేరుకున్నందున,గ్రామస్తుల నిర్ణయం మేరకు పునః నిర్మాణం బుధవారం రోజు గడప (దర్వాద) ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.పూజారులు కౌడిణ్య ,మధుసూదన్ లు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అదే విధంగా పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న బునాది పూర్ గ్రామస్తుడు ప్రవీణ్ టీచర్ వారి పుత్రిక చేతుల మీదుగా గుడి నిర్మాణం కోసం తన స్తోమతకు తగ్గ నగదును విరాళంగా అందించడం జరిగిందని శ్రీవారి సేవకులు సితార వెంకటేశ్వర్లు తెలిపారు.ఊరి గ్రామస్తులతో పాటు, వివిధ గ్రామాలకు సంబంధించిన భక్తులు,హిందూ బంధువులు ఇట్టి కార్యక్రమాలో బాగస్వాములై నగదు,వస్తు, రూపేణ విరివిగా విరాళాలు అందించి శ్రీ వీరభద్ర స్వామి వారి కృప కటాక్షాలు పొందాలని శ్రీవారి సేవకులు సితార వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేసారు.ఇట్టి పూజ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, జయన్న శెట్టి, మాధవుడు,వెంకటేష్ సాగర్,రాములు, అయ్యలు, గోపాల్,వెంకటేశ్వర్లు,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నవభారత్ హైస్కూల్‌లో కృష్ణుని ఊరేగింపు ఉట్టి కొట్టే కార్యక్రమం

**అక్షర విజేత/అయిజ**



అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల పరిధిలోని నవభారత్ హై స్కూల్ నందు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా మూడవరోజు అనగా బుధవారం స్కూల్లో విద్యార్థులతో పూజ కార్యక్రమం నిర్వహించి,మరియు స్కూల్ కరెస్పాండెంట్ డి ఛాయాదేవి గారు విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు.అలాగే విద్యార్థులతో కృష్ణుడు మరియు గోపికలు వేషధారులతో విద్యార్థులకు బహు అలంకరణ చేశారు.మరియు విద్యార్థులు కోలంటలతో శ్రీకృష్ణుని స్కూల్లో ఊరేగింపుగా,మరియు విద్యార్థులు ఉట్టికొట్టే ప్రోగ్రాం నిర్వహించారు ఇందులో భాగంగా స్కూలు ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

# నాయకులు

అక్షర విజేత/గట్టు



జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని శ్రీ కృష్ణ ఫంక్షన్ హాల్ నందు మేకల శీను కుమారుడు అరవింద్ వెడ్స్ ఉమాదేవిల వివాహా వేడుకకు,మరియు జులెకల్ శివాలయం దగ్గర జరిగిన వివాహ వేడుకకు,మరియు గట్టు మండలం మల్లాపురం గ్రామంలో జరిగిన ఆలూరు తిమ్మప్ప కూతురు వివాహ వేడుకకు హాజరై,నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగడి బస్వరాజు,రాజు నాయుడు, రాము, రాయపురం వీరేష్,మాజీ సర్పంచ్ సామేలు,రవి, తిమ్మప్ప, కాబయ్య,చిన్న తిమ్మప్ప, కురుమన్న, నరసింహులు ఆంజనేయులు, మల్లికార్జున్,రాజ్ గోపాల్,రాముడు,వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిలు లక్ష్యంతో చదవాలి

**అమ్మాయిలు ఎందులోనూ తక్కువ కాదు**

**-అమ్మాయిలు ఒకరిపై ఆధారపడకుండాదు**

**జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ సహజాది**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

వనపర్తి అమ్మాయిలు లక్ష్యంతో చదువుకొని ఒకరిపై ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడాలని జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ సహజాది ఉద్బోధించారు.బుధవారం వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ఉదయం పట్టణంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు, విద్యార్థుల నమోదు పరిశీలించి విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అమ్మాయిలు ఎందులోనూ తక్కువ కాదని, ఏ సమస్య వచ్చిన ఇంకొకరిపై ఆధారపడకుండా ధైర్యంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఉద్బోధించారు. అది పాఠశాల నుండే ప్రారంభం కావాలని, ఏమైన సమస్యలు ఉంటే ధైర్యంగా ప్రశ్నించాలని సూచించారు. అందుకు తన జీవిత అనుభవాలను ఉదాహరణగా తెలియజేశారు. తాను నిరుపేద కుటుంబం నుండి వచ్చానని, మహిళల హక్కులు, మహిళా సాధికారత కొరకు కృషిచేయడం జరుగుతుందన్నారు. మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల భవనం శిథిలావస్థలో ఉందని సాధ్యమైనంత త్వరగా ఇక్కడి నుండి మార్చాల్సిన అవసరం ఉందని ఆర్.ఎల్.సి. కిరణ్మయిని ఆదేశించారు.ఆర్డీఓ పద్మావతి, డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్.ఎల్.సి. కిరణ్మయి, ప్రిన్సిపాల్ సౌమ్య , జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హవిల రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# బిల్డింగ్ రంగాన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పొద్దు

**- టెండర్లు రద్దు చేయాలి**

**- బావన నిర్మాణ తాపీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గంధం మదన్.**

**- జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి**

వనపర్తి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులను టెండర్ల ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడంతో కార్మికులు నష్టపోతారని బావన నిర్మాణ తాపీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గంధం మదన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ ఆరోపించారు బుధవారం జిల్లా కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో లేబర్ అధికారి ఏ ఎల్ ఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షలు పైగా భావన నిర్మాణ ఇతర రంగాల కార్మికులు 54 వృత్తులు కలిగిన వారు ఉన్నారని వెల్ఫేర్ బోర్డు ద్వారా 11 రకాల సంక్షేమ పథకాలను పొందుతున్నారని వారు గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వము భవన నిర్మాణ కార్మికులనువీధిన పడేసే విధంగా ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్లను ఆహ్వానించిందని ప్రభుత్వం టెండర్లను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు గత కొన్ని సంవత్సరాలుగా సుదీర్ఘంగా భవన నిర్మాణ కార్మికులు పోరాటం చేయడం ద్వారానే ఇన్సూరెన్స్ పథకము ఏర్పాటు చేయడం



జరిగిందని చెప్పారు అదేవిధంగా పెండింగ్ లో ఉన్న క్లైమ్సు నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు వెల్ఫేర్ బోర్డు కు అడ్వైజర్ కమిటీ నియమించాలని జిల్లాకు ఏసీఎల్ అధికారిని ఏర్పాటు చేయాలని ఏ ఎల్ ఓ ను పర్మినెంట్ అధికారిగానియమించాలని కోరారుఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కే వెంకటయ్య రాబర్ట్ బాలస్వామి నందిమల్ల రాములుజిల్లా నాయకులు జి బాలరాజు రాములు జి రవి ఘటన మన్యం జి మన్యం జి రత్నయ్య విమన్యం జి హనుమంతు ఈ మన్యం

# బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల 24 వ వర్ధంతి

**విద్యుత్ అమరవీరుడు సత్తెనపల్లి రామకృష్ణ స్థూపం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో నివాళులు !**

**అక్షర విజేత ఖమ్మం**

బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన విద్యుత్ అమరవీరులకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. 2000 సం.లో విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా బషీర్‌బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరులకు వారి 24వ, వర్ధంతి సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన రామకృష్ణ స్థూపం వద్ద జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ (ఎం.ఎల్.) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆనాడు చంద్రబాబు నాయుడు విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకురావటానికి ప్రయత్నిస్తే విద్యుత్ రంగం ప్రభుత్వ రంగంలోనే ఉండాలి, ప్రైవేటీకరించొద్దని డిమాండ్ చేస్తూ ఆనాడు 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాటం చేశామన్నారు. ఆనాటి పోరాటం, విద్యుత్ అమరవీరుల త్యాగాల వల్ల రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు క్రాస్ సబ్సిడీని పాలకులు ఇస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల జాబితాలోని విద్యుత్‌ను లాగేసుకొని సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. జి.ఎస్.టి.తో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిమీద దెబ్బ కొట్టారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి చ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతినిధి బృందం ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటన చేసిందని, ఈ పర్యటనలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో తెలంగాణ అభివృద్ధి కోసం చర్చలు జరిపామని వారు ప్రకటించారని, అయితే వారు ప్రపంచ బ్యాంకుతో ఏం చర్చలు జరిపారు? ప్రపంచ బ్యాంకు ఏం సలహాలు ఇచ్చిందో తెలంగాణ ప్రజలకు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎందుకంటే ప్రపంచ సాధారణంగా ప్రజలకు ఉచితంగా ఏమీ ఇవ్వవద్దని, పన్నులు విధించండని, సబ్సిడీలు ఎత్తివేయండని సూచనలు చేస్తుందని, అలాంటి సూచనలు ఏమైనా ముఖ్యమంత్రి గారు తీసుకున్నారా? అన్న విషయం తెలియజేయాలన్నారు. 24 ఏండ్లు గడుస్తున్నా ఆనాటి విద్యుత్ పోరాట దృశ్యాలు కండ్ల ముందే మెదలాడుతున్నాయని అన్నారు. ఆనాటి ఘటన యాదృచ్ఛికమైనది కాదని, ప్రభుత్వ విధానాలకు సంబంధించినదని చెప్పారు. పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడక తప్పదని హెచ్చరించారు. నేడు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. సంస్కరణలు, ఆర్థిక విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యత వామపక్ష పార్టీలపై ఉందని, విద్యుత్ అమరవీరుల సాక్షిగా ఆ బాధ్యతను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. విద్యుత్ పోరాటం,



ముగ్గురు అమరవీరుల త్యాగాల వల్లే నేటికి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచాలంటే పాలకులు భయపడుతున్నారని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణల వల్ల ప్రజలపై భారం పడుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రం, జిల్లా కమిటి సభ్యులు మెరుగు సత్యనారాయణ, దొంగల తిరుపతిరావు, పిన్నింటి రమ్య, ఎం.ఎ.జబ్బార్, నాయకులు బోడపట్ల సుదర్శన్, ఎస్.కె.మీరా, కత్తుల అమరావతి, బండారు యాకయ్య, సత్తెనపల్లి శ్రీను, సిపిఐ జిల్లా నాయకులు పోటు కళావతి, శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వర్లు, తాటి నిర్మల, సిపిఐ (ఎం.ఎల్.) మాస్‌లైన్ జిల్లా నాయకులు పుల్లయ్య, ఆవుల అశోక్, ర%ఝ%్లనీ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ .. ప్లాస్మా లీకేజీ.. జర జాగ్రత్త.

**అక్షరా విజేత గద్వాల్ టౌన్**

వాతావరణ మారింది. భారీ వర్షాలు ఎడతెరపి లేకుండా కురుస్తున్నాయి. దీంతో దోమలు విజృంభిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని దోమ కాటు వల్ల డెంగ్యూ జర్వాలు అధికమవుతున్నాయి. డెంగీ సోకితే ప్లేట్‌లెట్లు తగ్గడం కంటే.. ప్లాస్మా లీకేజీ అధిక ప్రమాదమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.ప్లాస్మా లీకేజీలు ఎలా గుర్తించాలంటే.డెంగ్యూ వైరస్ కారణంగా రక్తనాళాల్లోని ఎండోథిలియం పొరలో వాపు వచ్చి మధ్యలో ఖాళీలు ఏర్పడతాయి. తద్వారా రక్తంలోని ప్లాస్మా లీకేజీ అవుతుంది. కొందరిలో డెంగీ సంక్లిష్టం కావడానికి ప్లాస్మా లీకేజీ ప్రధాన కారణం. కాళ్లు, కంటిచుట్టూ వాపు, రక్తంలో హెమటోక్రిట్ స్థాయిలు పెరగడం, పల్స్, బీపీ పడిపోవడం, కాళు ,, చేతులు చల్లబడటం, వాంతులు, కడుపులో తీవ్రమైన నొప్పి తదితర లక్షణాలు కన్పిస్తే.. ప్లాస్మా లీకేజీగా భావించి అప్రమత్తం కావాలని వైద్యులు సూచిస్తున్నారు. ఆలస్యం చేయడం వల్ల హెమరేజిక్ షాక్ సింద్రోమ్‌కు దారి తీసి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.నిర్లక్ష్యం పనికి రాదు.డెంగ్యూ సోకితే భయపడాల్సిన అవసరం లేదు. నిర్లక్ష్యం కూడా పనికి రాదు. డెంగ్యూకి ఎలాంటి మందులు లేవు. జ్వరం వస్తే పారాసిటమాల్‌తో పాటు ఫ్లూయిడ్స్ ఎక్కువగా తీసుకుంటూ ఉండాలి. పది శాతం మందిలో కొంత ప్లాస్మా లీకేజీల ముప్పు ఉంటుంది. ప్లాస్మా లీకేజీ లక్షణాలు కన్పించిన వెంటనే వైద్యులను సంప్రదించాలి. –డాక్టర్ రాజారావు, సీనియర్ వైద్యులు ఉన్నతాధికారులతో మంత్రుల సమీక్ష.డెంగ్యూ జర్వాల విజృంభించడంతో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అప్రమత్తమ య్యాయి. ఈ జర్వాలను అరికట్టేందుకు రెండు రాష్ట్రాల ఆరోగ్య శాఖ మంత్రులు.. ఉన్నతాధికారులతో పలు దఫాలుగా సమీక్షలు నిర్వహించారు. వాతావరణ మార్పుల కారణంగా.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు జిల్లా అధికారులు సైతం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. అందుకోసం గ్రామీణ ప్రాంతంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి జిల్లా స్థాయి ఆసుపత్రుల వరకు వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశారు. మరోవైపు ఒక్క హైదరాబాద్‌లోని దాదాపు 600లకు పైగా డెంగ్యూ కేసులు నమోదు అయినట్లు సమాచారం. డెంగ్యూ జ్వర లక్షణాలు ఎలా ఉంటాయో వైద్యులు ఈ సందర్భంగా వివరిస్తున్నారు.డెంగ్యూ జ్వరం లక్షణాలు.టైగర్ దోమ కుట్టిన 4-5 రోజులకు డెంగ్యూ ఫీవర్ లక్షణాలు కనిపిస్తాయి. 102 డిగ్రీల జ్వరం, కళ్ల వెనుక భాగంలో విపరీతమైన నొప్పి, ఒంటి నొప్పులు, ఒంటిపై ఎర్రటి దద్దర్లు వస్తాయి.వైరల్ ఫీవర్ వల్ల కూడా తీవ్ర జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు వంటి డెంగ్యూ తరహా లక్షణాలు కనిపిస్తాయి.మూడు రోజుల తర్వాత ఈ లక్షణాలు తగ్గకపోతే.. వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి.డెంగ్యూ జ్వర లక్షణాలు కనిపిస్తే.. ఆ వెంటనే ఎన్‌ఎస్1 యాంటిజెన్ వైద్య పరీక్ష చేయించాల్సి ఉంటుంది. ఈ పరీక్షల్లో డెంగ్యూ జ్వర నిర్ధారణయితే చికిత్స వెంటనే ప్రారంభించాల్సి ఉంటుంది. ఇక డెంగ్యూ జ్వర నిర్ధారణకు ఐజీఎం యాంటీబాడీస్ పరీక్ష చేయించాల్సి ఉంటుంది. డెంగ్యూని సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే నయమవుతుంది. అప్రమ త్తంగా ఉంటూ ప్లేట్‌లెట్లు, బీపీ తగ్గకుండా చూసుకోవాలి.జ్వరం తగ్గిన అనంతరం చాలా జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. కొబ్బరి నీళ్లు, మజ్జిగ తదితర ద్రవ పదార్థాలు తీసుకోవాలి. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుండి

# అయిజ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య లోపం

## మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు




**అక్షర విజేత అయిజ**

భారతీయ జనతాపార్టీ అయిజ పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో, సమస్యలను గుర్తించడం జరిగింది. అయిజ మున్సిపాలిటీలో భరత్ నగర్, టీచర్స్ కాలనీ నరసింహ కాలనీ వివిధ కాలనీలో సమస్యలను గుర్తించి, వాటి నివారణ కోసం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ మున్సిపాలిటీలో అత్యధిక పనులు చెల్లించే భరత్ నగర్ లో, సమస్యలు కూడా అధికంగానే ఉన్నాయి. గత వారంలో కురిసిన వర్షాల వల్ల కాలనీ మొత్తం మురుగు మయమై, దుర్గంధం వెదజల్లుతుందని ప్రజలు రోడ్లపైకి రావాలన్న ఇబ్బంది పడుతున్నారని, మురుగునీరు ఆగడం వల్ల కాలనీ పరిసర ప్రాంతాల్లో విష సర్పాల సంచారం ఎక్కువైనదని, అంతేకాక దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ మరియు వర్షాకాల సీజన్ వ్యాధులతో ప్రభలే అవకాశం ఎక్కువగా ఉందని, ముఖ్యంగా కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం, ఉన్న డ్రైనేజీలను శు భ్రపరచకపోవడం వల్ల, కాలనీలోని కొంతమంది నివాసాలు అయితే ఇళ్ల చుట్టుముట్టు నీరు ఆగి వారు బయటికి రాని పరిస్థితి ఏర్పడిందని, ఇట్టి విషయంపై మున్సిపల్ కమిషనర్ గారు చర్య గైకొని సమస్యలపై దృష్టి సారించి, మున్సిపాలిటీలోని ప్రతి కాలనీ వాసులకు సహకరించాలని వినతి పత్రం సమర్పించడం అయినది. అలాగే అయిజ మున్సిపాలిటీ పరిధిలోని, డ్రైనేజీలు, ప్రధాన రహదారి పైన వీధిలైట్లు, ప్రతి కాలనీలోని వీధి దీపాలు, ప్రధాన రహదారిలో ఉన్న దుమ్మును ప్రతిరోజు శుభ్రం చేసే విధంగా, ముళ్ళ కంపలను, వివిధ సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించగలరని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు లక్ష్మణాచారి, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెంకటేష్, బూత్ అధ్యక్షులు రాజశేఖర్, రఘు, భీమేష్ ఇబ్రహీం మరియు క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయిజ పట్టణంలో రోడ్డు మరమ్మత్తులను సరిచేసిన మున్సిపల్

### అయిజ పట్టణంలో తెలంగాణ చౌరస్తా నుండి ఏంమ్మార్వో ఆఫీస్ వరకు రోడ్డుపై గుంతలలో మొరం వేయించిన మున్సిపల్ చైర్మన్



**అక్షర విజేత/అయిజ**

అలంపూర్ నియోజకవర్గం జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మునిసిపాలిటి పరిధిలోని తెలంగాణ చౌరస్తా నుండి ఏంమ్మార్వో ఆఫీస్ వరకు రోడ్డు గుంతల మయంలో ఉన్న రోడ్డును పరిశీలించి మోరం ను మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న వేయించడం జరిగింది,ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దేవన్న మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడా రోడ్లపై గుంతలు లేకుండా చూసుకోవాలని ఈ వర్ష కాలంలో గుంతలు ఉంటే వర్షాలు కురిసి ఆ గుంతలు నీళ్లతో నిండి ప్రజలు వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతాయని అలా కాకుండా చూసుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చాకలి హుసేన్,నేసే వెంకటేష్ మునిసిపల్ ఇంచార్జీ శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీ రంగన్న ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సురేష్,జవాన్లు, ప్రకాష్, పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**అక్షర విజేత/అయిజ**

అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రమాదేవి శ్రీనివా సులు పిలుపు మేరకు గద్వాల్ రోడ్ శ్రీ కృష్ణ ఫంక్షన్ హాల్ నందు అరవింద్ వెడ్స్ ఉమాదేవి నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించిన ,ఎమ్మెల్యే విజయుడు అయిజ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాల నర్సింహులు,బిఆర్ఎస్ అయిజ మండల ఇంచార్జి వావిలాల రంగారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి,ఉండే కారి మల్లయ్య,బి ఆర్ ఎస్ అయిజ టౌన్ ప్రెసిడెంట్ ఎండీ మహబూబ్ పాషా,కౌన్సిలర్ పూజారి వెంకటేష్,మాజీ కౌన్సిలర్స్ మురళి,వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు,ఎండీ ఖాజా,నేష వెంకటేష్, మాల వీరేష్,చాకలి నరేష్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోట శ్రీ కృష్ణాష్టమి వేడుకలో పాల్గొన్న అనిల్ కుమార్ యాదవ్

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో**

దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ.దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండల కేంద్రంలో జరిగిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలో రాజ్యసభ పార్లమెంటు సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్..దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి... జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ.హాజరైన్నారు.. అతిథులకు నిర్వహకులు ఘనంగా సత్కరించి సన్మానించారు.. అంతకుముందు శ్రీకృష్ణుని దర్శించుకుని, రథోత్సవం ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.